ప్రజాశక్తి
శనివారం 18 మార్చి 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మొక్కజొన్న పంటలోకి చేరిని నీటిని బయటకు తోడుతున్న రైతు

అకాల వర్షం..

- వీధులు జలయం
- నీట మునిగిన పసుపు
- మొక్కజొన్న పంటలో చేరిన నీరు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

అకాల వర్షంతో అన్నదాతలు ఆందోళనకు గురతున్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజామునుంచి ఓ మోస్తరు వర్షం పడింది. మధ్యాహ్న సయమంలో మధ్యాహ్నం గంటకు పైగా కురిసిన భారీ వర్షం పడింది. వీధులన్ని జలమయం అయ్యాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కల్లాలలో ఉన్న పసుపు తడిచి ముద్దయ్యింది. కండే దశకు చేరుకున్న మొక్కజొన్న పంటలో వర్షపు నీరు నిలబడింది. రైతులు వర్షపు నీటిని బయటికి పంపించుకునే పనిలో నిమగ్నమయ్యారు. రెండుమూడు రోజులకు మించి నీరు నిలబడి ఉంటే పైరు ఉరక తీతకు గురై దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించటంతో అన్నదాతలు ఆందోళనకు గురతున్నారు.ఈ పాటికే ఎకరాకు రూ. 25 వేల నుంచి రూ.30 వేల వరకూ ▶ 2లో

ఉత్కంఠ పోరులో చెరొకటి

- తెలుగుదేశం వైపు గ్రాడ్యుయేట్స్
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వల్ప మెజార్టీతో వైసిపికి
- టిడిపి అభ్యర్థి శీకాంత్‌కు అనూహ్య మెజార్టీ
- గ్రాడ్యుయేట్‌లో చెల్లని ఓట్లు 20,979

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఉత్కంఠ పోరులో ఎమ్మెల్సీలు టిడిపి, వైసిపిలకు చెరొకటి దక్కాయి.పిడిఎఫ్ అభ్యర్థులు చివరివరకూ పోరాడి ఓడారు. గురువారం ఉదయం మొదలైన ఓట్ల లెక్కింపు శుక్రవారం రాత్రి వరకూ కొనసాగింది.ఈ ఎన్నికల్లో పాలకపక్షానికి అనూహ్యంగా ఎదురు దెబ్బతగిలింది. గ్రాడ్యుయేట్స్ టిడిపి వైపు చూశారు. ఆపార్టీ తరపున పోటీ చేసిన కంచర్ల శ్రీకాంత్‌కు అనూహ్యంగా మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఆధిక్యత వచ్చింది.ప్రతి రౌండులోనూ శ్రీకాంత్ ముందున్నారు. వైసిపి అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి వెనుకంజవేశారు. ఇప్పటి వరకూ ఎదురు లేదనుకున్న వైసిపికి ఎదురుదెబ్బతగలింది. తూర్పు రాయలసీమలో గ్రాడ్యుయేట్లు, మేధావులు పాలకపక్షానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. టిడిపికి స్పష్టమైన ఆధిక్యత చాటారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం పాలకపక్షులు అన్ని రకాలుగా ప్రయోగాలు చేశారు.1,055 ఓట్లతో వైసిపి



కంచర్ల శ్రీకాంత్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో 1055 ఓట్ల మెజార్టీతో పిడిఎఫ్ అభ్యర్థి బాబురెడ్డిపై గెలిచారు.పిడిఎఫ్ అభ్యర్థి రెండోస్థానంలో నిలిచారు.స్వల్పమెజార్టీతో పిడిఎఫ్‌కు ఎమ్మెల్సీ చేజారింది. టిడిపి బలపరిచిన అభ్యర్థి బ్యాలెట్‌లోనూ రెండో ఓటు వైసిపికి పడ్డాయి. ఇవే వైసిపి అభ్యర్థి విజయానికి దోహపడ్డాయి. గ్రాడ్యుయేట్ విషయానికి వస్తే టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ తొలి రౌండు నుంచీ ముందంజలో ఉన్నారు. అన్ని రౌండ్లు పూర్తయ్యే సరికి మొదటి ప్రాధాన్యత ఓట్లలో 27,262 ఓట్లు మెజార్టీ సాధించారు. అయితే పోలైన ఓట్లలో 50శాతం దాటనందున రెండో ప్రాధాన్యత ఓట్లను పరిగణలోకి తీసుకున్నారు. గ్రాడ్యుయేట్‌లో 2,69,339 ఓట్లు పోలయ్యాయి.వాటిలో 20,979 ఓట్లు చెల్లుబాటు కాలేదు. ఈ సంఖ్య భారీగానే ఉంది .ఓటేసే సమయంలో చేసిన తప్పిదాలతోనే చెల్లని ఓట్లు భారీగాఉన్నాయి. 2,48,360 ఓట్లు వాలిడ్‌గా తేల్చారు. వీటిలో కంచర్ల శ్రీకాంత్‌కు 1,12514 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డికి 85,252 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్అభ్యర్థి మీగడ వెంకటేశ్వరెడ్డికి 38,001 ఓట్లుతో మూడోస్థానంలో నిలిచారు.

డబ్బు ప్రభావం....

ఈ ఎన్నికల్లో ముందుగా ఊహించినట్లే డబ్బు ప్రభావం బాగానే పనిచేసింది. గ్రాడ్యుయేట్ల విషయంలో పెద్దగా కనిపించకపోయినా ఉపాధ్యాయుల్లో స్పష్టంగా కనిపించింది. వైసిపి అభ్యర్థి గెలుపుకోసం ఉపాధ్యాయులకు భారీగా ఇచ్చారు. ఓటుకు రూ.5వేలు చొప్పున ప్రయివేటు ఉపాధ్యాయులతోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయులకూ ఇచ్చారు. మూడు జిల్లాల్లో 20వేల ఓట్లకుపైగానే వైసిపి కొనుగోలు చేసింది. ప్రయివేటు టీచర్లు ఎక్కువగా వైసిఎ వైపు మొగ్గుచూపారనే విశ్లేషణలు వస్తున్నాయి. ఎన్ని ప్రలోభాలు చేసినా వైసిపి నుంచి గెలిచిన చంద్రశేఖర్‌రెడ్డికి 11,714 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి బాబురెడ్డికి 10,671 ఓట్లు వచ్చాయి. ఆశ్చర్యమేమిటంటే ఉపాధ్యాయులూ 1906 ఓట్లు చెల్లకుండా వేశారు.ఓటేయడం తెలియకా? ▶ 2లో

గుప్పుమంటున్న గంజాయి

- జోరుగా విక్రయాలు
- మత్తుకు బానిసలవుతున్న యువత
- ఏడాదిలో 124 కిలోలు స్వాధీనం
- 35 మంది అరెస్టు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

గంజాయిని నియంత్రించేందుకు పోలీసులు అనేక రకాల చర్యలు తీసుకుంటున్నారు. అయిన ప్పటికీ విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఒరిస్సా, విశాఖ పట్నం తదితర ప్రాంతాల నుంచి రైళ్ళు, లారీలు, ఆటోల ద్వారా గంజాయి ఇక్కడికి రవాణా అవుతోంది. నిత్యం వందలాది కిలోల గంజాయిని తరలిస్తున్నారు. బాపట్ల జిల్లాలోని చీరాల, బాపట్ల ప్రాంతాల్లో అధికసంఖ్యలో విద్యాలయాలు ఉన్నాయి. విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని అక్రమార్కులు గంజాయిని దిగుమతి చేసుకుంటున్నారు.

ఇతర ప్రాంతాల నుంచి కిలోల లెక్కన వస్తున్న గంజాయిని గ్రాముల లెక్కన ప్యాకెట్లుగా చేసి ఇక్కడ విక్రయిస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుండంతో గంజాయి అమ్మకందారులు బాగా పెరిగారు. బంకుల ద్వారా గంజాయి



గంజాయిని పరిశీలిస్తున్న బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ (ఫైల్)

అమ్మకాలు సాగిస్తున్నారు. గంజాయిని ఆటోల ద్వారా విద్యార్థులకు చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ పాటికే మద్యానికి బానిసలై నవారు మరింత కిక్కు కోసం గంజాయిని సేవిస్తున్నారు. ఇంటికి దూరంగా హాస్టళ్ళలో ఉంటున్న విద్యార్థులు గంజాయికి అలవాటు పడుతున్నారు. బిక్షాటనలో ఉన్నవారు కూడా గంజాయిని వినియోగిస్తున్నారు. విద్యార్థులు ఒకరిని చూసి మరొకొరు గంజాయికి బానిసలు అవుత˘న్నారు. ముందు సరదాగా గంజాయిని తీసు కుంటున్నారు. తర్వాత గంజాయి లేకుండా జీవించే పరిస్థితి ఉండడం లేదు. యువత తొలుత గుట్కా,ఖైనీ లాంటి మత్తు పదార్థాలను అలవాటు చేసు కుంటున్నారు. తర్వాత గంజాయికి అలవాటు పడుతున్నారు.

గంజాయిని పూర్తిగా నియంత్రించేందుకు సెబ్ అధికారులు, పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అయి నప్పటికీ గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి. గొలుసుకట్టు తరహాలో సాగుతున్న గంజాయి అమ్మకాలపై కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు చర్యలు ఉండడం లేదు. గంజాయి పట్టుబడిన సందర్భంలో వారికి ఎక్కడ నుంచి వచ్చింది, ఆపైన వారికి ఎలా వచ్చిందనే దర్యాప్తు, అరెస్టులు లేకపోవడంతో యథేశ్చగా అమ్మకాలు సాగుతున్నాయి. గంజాయి అరికట్టే లక్ష్యంతో పోలీసులు నిర్వహించిన దాడుల్లో ఏడాది కాలంలో 13 కేసులు ▶ 2లో



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

నకిలీ విత్తనాల కారణంగా దెబ్బతిన్న

మొక్కజొన్నను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-పంగులూరు

నకిలీ మొక్కజొన్న విత్తనాల సాగుతో మోసపోయిన కొండమంజులూరు గ్రామ రైతుల పొలాలను అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్టులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పైరు, భూమిని పరిశీలించి రైతులతో మాట్లాడారు. పరిశీలన నిమిత్తం మట్టి నమూనాలు తీసుకెళ్లారు.

కొండమంజులూరు గ్రామానికి చెందిన బత్తుల ఆంజనేయులు, కొలకలూరి ఏసోబు తదితరులు భారతి 756 రకం మొక్కజొన్న విత్తనాలను నాటారు. విత్తనం నాటి 50 రోజులు దాటినా పైరులో ఎదుగుదల కనిపించలేదు. పైరు రంగులో మార్పు వచ్చి ఆకులు ముడుచుకుపోవడం, కండే సన్నగా వచ్చింది. కండెలో విత్తనాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో రైతులు ఎఒ సుబ్బారెడ్డికి పరిస్థితి వివరించారు. ఆయన పైరు పరిస్థితి పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియ జేశారు. అందులో భాగంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్టులు పైరు పరిశీలనకు వచ్చారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం. నగేష్, బ్రీడింగ్ డిపార్ట్‌మెంట్ సైంటిస్ట్ డాక్టర్ వై. పుష్పరేణి, ఎగ్రానమీ డిపార్ట్‌మెంట్ సైంటిస్ట్ డాక్టర్ కె. మృదుల పైరును పరిశీలించారు. రైతులతో మాట్లాడి పొలంలోని నాలుగు చోట్ల మట్టి నమూనాలు, పైరులోని మొక్కజొన్న కండెలు తీసుకొని వెళ్లారు. మట్టి నమూనాలను, కండెలను పరిశీలించి విత్తనంలో ▶ 3లో

ఉత్కంఠ పోరులో చెరొకటి

(మొదటి పేజీ తరువాయి)

మరేదైనా కారణమా?అనేదీ స్పష్టత లేదు.

వైసిపిలో అయోమయం

వైసిపిలో అయోమయం నెలకొంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలిచినా భారీగా పోలింగు జరిగిన గ్రాడ్యుయేట్ చేజారి పోవడం ఆపార్టీ నేతలను కలవరపెట్టింది. అందరిలోనూ నిస్తేజం కనిపిస్తోంది. టిడిపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓట్లే 1,12,514 వచ్చాయి. వైసిపి అభ్యర్థికి 85వేలు రావడం చర్చగా మారింది. పాలకపక్ష నేతలు అన్ని రకాలుగా ఎన్నికల్లో గెలుపుకోసం ప్రయత్నాలు చేశారు. ఫలించలేదు.గ్రాడ్యుయేట్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారనే సంకేతాలు ఇచ్చారు.

తెలుగుదేశంలో ఉత్సాహం

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల్లో మూడు స్థానాల్లో తెలుగుదేశం దూసుకుపోయిందనే ప్రచారంతో ఆపార్టీ నేతల్లో ఉత్సాహం పెరిగింది. తెలుగుదేశం కార్యకర్తల్లోనూ నూతనోత్సాహం వచ్చింది.మీడియాలో తెలుగుదేశం ప్రభంజనం అనే చర్చ మొదలైంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు గెలుపుకోసం పనిచేసిన నేతల్లో ఉత్సాహం పెరిగింది.

గుప్పుమంటున్న గంజాయి

(మొదటి పేజీ తరువాయి)

నమోదయ్యాయి.

124 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 35 మందిని అరెస్టు చేశారు.

సంకల్పం - డ్రగ్స్ కు వ్యతిరేఖంగా పోరాటం

గంజాయిని పూర్తిగా నియంత్రించేందుకు పోలీసు యంత్రాంగం సంకల్పం- డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం అనే కార్యక్రమానికి రూపకల్పన చేసింది.విద్యార్థులు, యువతను డ్రగ్స్‌కు దూరం చేయడం, డ్రగ్స్ సేవించే విద్యార్థులు, యువతకు వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించడం, వారిని మురుగు కూపం బయటకు తీసుకు రావడమే సంకల్పం యొక్క ముఖ్య ఉద్దేశ్యం డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కళాశాలల సహకారంతో విద్యార్థులకు డ్రగ్స్ సేవిస్తే జరిగే పర్య వసానాల గురించి వివరిస్తున్నారు. కళాశాలలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించి మత్తు పదార్థాల వల్లే కలిగే కష్ట నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. డ్రగ్స్ నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రయత్నం ఫలిస్తుందో లేదో చూడాల్సి ఉంది.

అకాల వర్షం..

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడి పెట్టినట్లు రైతులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. **పొదిలి :** అకాల వర్షానికి పొదిలి పట్టణంలో ప్రధాన రహదారి జలమయమైంది. రహదారికి ఇరువైపుల డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరు రహదారి అంచుల్లో నిలిచిపోయింది. **చెరుకుపల్లి:** అకాల వర్షంతో ప్రధాన రహదారులపై నీరు నిలబడింది. రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. జాతీయ రహదారి విస్తరణ చెరుకుపల్లి పట్టణంలో ప్రారంభించక పోవడంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారి నీరు నిలబడి తటాకాలను తలపించింది మరో మూడు రోజులపాటు వచ్చే అవకాశం ఉందన్న వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనకై కేంద్ర చర్యలపై మాగుంట ప్రశ్న

ఒంగోలుకలెక్టరేట్ : దేశంలో నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రభుత్వ చర్యలపై ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయక మంత్రి డాక్టర్ అన్ పూర్ణాదేవి సమాధానమిస్తూ 2011 జనాభా లెక్కల ప్రకారం, దేశ నిరక్షరాస్యత రేటు 72.98 వుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 67.02గా ఉందన్నారు. నేషనల్ విద్యా మిషన్‌లో సాక్షర్ భారత్ , సమగ్ర శిక్షా అనే రెండు పథకాలు అమలులో వున్నాయని తెలిపారు. దేశంలో వయోజనుల కోసం – ముఖ్యంగా మహిళలు, వెనుకబడిన గ్రూపుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో 26 రాష్ట్రాలలో 404 జిల్లాలలో సాక్షర్ భారత్ పథకాన్ని ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు.

బైక్ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-కనిగిరి



మృతి చెందిన శ్రీరంగం

మోటార్ సైకిల్ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం కనిగిరి పట్టణం లోని దేవాంగ నగర్ సమీపంలో చోటుచేసుకుంది. బాల వెంకటాపురమునకు చెందిన వి రమేష్ మోటార్ బైక్‌పై పొదిలివైపు వెళ్తూ అదుపు తప్పి రోడ్డు దాటుతున్న దేవాంగనగర్‌కు చెందిన శ్రీరంగంను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గాయాలపాలైన శ్రీరంగంను ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు

రోడ్డు ప్రమాదంలో టైల్స్ మేస్త్రి మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత గుండ్లాపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై చోటు చేసుకుంది. ఏఎస్ఐ రమేష్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన నందవరపు గంగయ్య(35) టైల్స్ పెయింట్ పని కోసం చీమకుర్తి తన ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి గార్లపాడు వస్తుండగా గుండ్లాపల్లి బ్రిడ్జిపైకి వచ్చేసరికి ముందు వెళుతున్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడగా 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఏ రమేష్‌కృష్ణ తెలిపారు.

బైకు అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

బైక్ అదుపు తప్పిన ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండల పరిధిలోని చిమ్మిరిబండ గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. బల్లికురవ 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. చిమ్మిరిబండ గ్రామానికి చెందిన స్తుతిబాబు, సరోజానిబాబు తమ ద్విచక్ర వాహనంపై స్థానిక ఎన్ఎస్‌పి కెనాల్ వైపు వెళుతున్నారు. ఈ క్రమంలో బైక్ ఒక్కసారిగా అదుపు తప్పి కాలువ గట్టు మీద నుంచి ఇద్దరు కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ 108 సిబ్బంది ముందుగా మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

పేకాట స్థావరంపై దాడులు

ప్రజాశక్తి-నిజాంపట్నం

పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి జూదరులను అదుపులోకి తీసుకున్నామని నగరం సెబ్ స్టేషన్ సీఐ దేవర శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలోని ఇండియన్ బ్యాంక్ వెనక వైపు బజారులో విశ్వనాథపల్లి శ్రీనివాసరావుకు చెందిన పాడుబడిన ఇంటి ఆవరణలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.1500 నగదుతోపాటు 160 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం వారిని అడవులదీవి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడిలో సెబ్ ఎస్ఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కజొన్నను పరిశీలించిన శాస్త్రవేత్తలు

(మొదటి పేజీ తరువాయి)

తేడా, లేక భూమిలో తేడానో చెబుతామని సైంటిస్టులు తెలిపారు.

పది రోజుల్లో నివేదికలు వస్తాయి: సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి

అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు మట్టి నమూనాలను, కండెలను తీసుకెళ్లారు. పరిశీలించి పది రోజుల్లో నివేదికలు తెలియజేస్తారు. విత్తనంలో ఏదైనా తేడా ఉంటే కంపెనీ ద్వారా నష్టపరిహారం కోరే అవకాశం ఉంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

గతేడాది దిగుబడిని చూసి ఈ ఏడాది నష్టపోయాం: మొక్కజొన్న రైతులు

గతేడాది ఇదే పొలంలో భారతి 756 విత్తనాలు వేస్తే ఎకరాకు 39 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అదే ఆశతోనే ఈ ఏడాది కూడా భారతి 756 రకం విత్తనాలు సాగు చేసినట్లు మొక్కజొన్న రైతులు బత్తుల ఆంజనేయులు, కొలకలూరి ఏసోబు తెలిపారు. ఎకరాకు 40 క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సిన కనీసం 10 క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చే అవకాశం కనిపించడం లేదని తెలిపారు.

పరిహారం అందించాలి: బాపట్ల జిల్లా రైతు సంఘం

నకిలీ విత్తనాల కారణంగా నష్టపోతున్న మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం అందించాలని, బాపట్ల జిల్లా రైతు సంఘం కార్యదర్శి తలపనేని రామారావు, సభ్యులు వీరవల్లి కృష్ణమూర్తి, గొట్టిపాటి శేషాద్రి, ఇందుర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శాస్త్రవేత్తలతో కలిపి మొక్కజొన్న పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా తలపనేని రామారావు మాట్లాడుతూ భారతి కంపెనీ ప్రతినిధి ఈ ప్రాంతంలో 32 టన్నుల మొక్కజొన్న విత్తనాలు ఇచ్చామని, ఎక్కడా సమస్య రాలేదని, ఇక్కడ మాత్రమే సమస్య వచ్చిందని చెప్పటం సరి కాదని తెలిపారు. 756 రకం లాట్‌లో కొంత నకిలీ విత్తనాలు వచ్చాయని అన్నారు. ఈ ప్రాంతంలో మరికొన్ని పొలాల్లో కూడా ఇదే రకం విత్తనం ఫెయిల్ అయిందని చెప్పారు. నకిలీ విత్తనాల కారణంగా ప్రతి ఏటా రైతులు మోసపోతున్నారని, లక్షల రూపాయలు నష్టపోతున్నారనిఅన్నారు. రైతులు నష్టపోకుండా ఉండాలంటే నకిలీలకు పాల్పడే విత్తన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టిన మొక్కజొన్న రైతులకు కంపెనీ తరఫున తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

పిడుగుపాటుకు వరికుప్ప దగ్ధం

ప్రజాశక్తి-నిజాంపట్నం: పిడుగుపాటుకు వరికుప్ప దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని పలపట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్లపట్ల గ్రామానికి చెందిన పూజల హైమావతికి చెందిన సుమారు రెండు ఎకరాల పొలాన్ని అంగరేకులు రామకృష్ణ అనే రైతు కౌలుకు తీసుకుని పంట పండించాడు. పొలంలో కుప్పవేయగా శుక్రవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి పిడుగు పడి వరికుప్ప పూర్తిగా దగ్ధమైంది.



దగ్ధమవుతున్న వరికుప్ప

బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌పై దాడికి నిరసన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

కాకినాడలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌పై జరిగిన దాడిని బాపట్ల రవాణా శాఖ ఉద్యోగులు ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం బాపట్ల రవాణ శాఖ కార్యాలయం ఆవరణలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పత్రికా ప్రకటన

18.03.2023 (శనివారం) తేదీన ఉదయం 11 గంటలకు SEB Station,Darsi ఆవరణలో వివిధ కేసులలో పట్టుబడిన ఒక కారు(1) మరియు రెండు బైకులు(2) కు వేలం పాట జరుగును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా Rs.1000 అడ్వాన్సు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
బి.సుందర రామయ్య
ఇన్స్పెక్టర్,
SEB Station,Darsi.

బీమా తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి-వేటపాలెం

వైఎస్ఆర్ బీమా పథకం కింద శుక్రవారం తక్షణ సహాయం అందించినట్లు పంచాయతీ సెక్రటరీ బాలిగ సురేంద్ర తెలిపారు. మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీకి చెందిన దేవన పార్వతి మరణించారు. మృతురాలి భర్తకు పదివేల రూపాయలను తక్షణ సహాయంగా అందించారు. లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వైష్ణవి పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న పంచాయతీ సెక్రటరీ సురేంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ వైష్ణవి

మహాజన సభ సమావేశపు నోటీసు

ఇందుమూలముగా ది యర్రగొండపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిష్టర్ నెం. **OA 274** యర్రగొండపాలెం, యర్రగొండపాలెం మండలం యొక్క సంఘ సభ్యులందరికీ తెలియచేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొనిన ఎజెండాలోని వివిధ అంశములు మీద చర్చించుటకు తేది 28-03-2023 బుధవారము ఉదయం 11.00 గంటలకు సంఘ ఆవరణలో జరుగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా..

1. సంఘమునకు సంబంధించిన లాభ, నష్టముల ఖాతా
2. సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదామీరిన అప్పుల గురించి
3. అక్టోబరు-2022 నుండి మార్చి-2023 వరకు జరిగినటువంటి త్రిసభ్య కమిటీ సమావేశము గురించి
4. సంఘ ఛైర్ పర్సన్ గారి ఆదేశాల ప్రకారం ఇతర విషయములు చర్చించి ఆమోదించుట

ఇట్లు : మేడం వెంకటరెడ్డి గారు, ఛైర్ పర్సన్ ది యర్రగొండపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిష్టర్ నెం. OA 274 యర్రగొండపాలెం, యర్రగొండపాలెం మండలం.

మహాజన సభ సమావేశపు నోటీసు

ఇందుమూలముగా ది గుర్రపుశాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిష్టర్ నెం. **OA 276** గుర్రపుశాల, యర్రగొండపాలెం మండలం యొక్క సంఘ సభ్యులందరికీ తెలియచేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొనిన ఎజెండాలోని వివిధ అంశములు మీద చర్చించుటకు తేది 29-03-2023 బుధవారము ఉదయం 11.00 గంటలకు సంఘ ఆవరణలో జరుగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా..

1. సంఘమునకు సంబంధించిన లాభ, నష్టముల ఖాతా
2. సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదామీరిన అప్పుల గురించి
3. అక్టోబరు-2022 నుండి మార్చి-2023 వరకు జరిగినటువంటి త్రిసభ్య కమిటీ సమావేశము గురించి
4. సంఘ ఛైర్ పర్సన్ గారి ఆదేశాల ప్రకారం ఇతర విషయములు చర్చించి ఆమోదించుట

ఇట్లు : గాలి శ్రీనివాసరెడ్డి గారు, ఛైర్ పర్సన్ ది గుర్రపుశాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిష్టర్ నెం. OA 276 గుర్రపుశాల, యర్రగొండపాలెం మండలం.

మహాజన సభ సమావేశపు నోటీసు

ఇందుమూలముగా ది వీరభద్రాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిష్టర్ నెం.OA238 వీరభద్రాపురం, యర్రగొండపాలెం మండలం యొక్క సంఘ సభ్యులందరికీ తెలియచేయునది ఏమనగా మన సంఘమునకు చెందిన క్రింద పేర్కొనిన ఎజెండాలోని వివిధ అంశములు మీద చర్చించుటకు తేది 29-03-2023 బుధవారము ఉదయం 11.00 గంటలకు సంఘ ఆవరణలో జరుగబోవు మహాజన సభ సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా..

1. సంఘమునకు సంబంధించిన లాభ, నష్టముల ఖాతా
2. సంఘములో ఉన్నటువంటి అన్ని రకముల వాయిదామీరిన అప్పుల గురించి
3. అక్టోబరు-2022 నుండి మార్చి-2023 వరకు జరిగినటువంటి త్రిసభ్య కమిటీ సమావేశము గురించి
4. సంఘ ఛైర్ పర్సన్ గారి ఆదేశాల ప్రకారం ఇతర విషయములు చర్చించి ఆమోదించుట
5. మన సంఘంలో రూ.10/- ప్రవేశ రుసుము కలిగినవారు 29.03.2023లోపు షేరు ధనము రూ.300/-లు చెల్లించగలరు. అట్లు చెల్లించని ఎడల సభ్యత్వం రద్దు చేయుటకు చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనబడును.

ఇట్లు : పడిదెపు పేరయ్య గారు, ఛైర్ పర్సన్ ది వీరభద్రాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ రిజిష్టర్ నెం. OA 238 వీరభద్రాపురం, యర్రగొండపాలెం మండలం.

గ్రామ పంచాయతీ కార్యాలయం,దుండిపాలెం.

చుండూరు మండలం, బాపట్ల జిల్లా

ఆర్.ఓ.సి.నెం : 9/2023 — **టెండర్ ప్రకటన** — **తేది : 16-03-23**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, దుండిపాలెం గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు లో చూపిన సామానులు సరఫరాచేయుటకు/మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 25.03.2023 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	ధరావత్తు(రు)
1.	2023-24 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2.	2023-24 సం. నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00
3.	2023 -24 సం. నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు(4) మనుషుల సర్వీసు కొరకు (01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100.00 (ఒక్కొక్క పోస్టుకు)
4.	2023 -24 సం. నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100.00 (ఒక్కొక్క పోస్టుకు)
5	2023-24 సం. నకు టెండరు పద్ధతిపై ట్యూబ్ వెల్ మెకానిక్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100.00 (ఒక్కొక్క పోస్టుకు)

స్థలం: దుండిపాలెం
తేది: 16-03-2023.

(సం/-) ఏ.శ్రీనివాసరెడ్డి,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ,దుండిపాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయం,కారుమూరివారిపాలెం.

చుండూరు మండలం, బాపట్ల జిల్లా

ఆర్.ఓ.సి.నెం : 1/2023, — **టెండర్ ప్రకటన** — **తేది : 16-03-23**

బాపట్ల జిల్లా, చుండూరు మండలం, కారుమూరివారిపాలెం గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు లో చూపిన సామానులు సరఫరాచేయుటకు/మనుషుల సర్వీసు కొరకు సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయం లో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 25.03.2023 తేది మధ్యాహ్నం 03-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 03-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రసీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	ధరావత్తు(రు)
1.	2023-24 సం.నకు పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2.	2023-24 సం. నకు పంచాయితీకి అవసరమగు పి.డబ్ల్యు.యస్.విడిభాగాలు సరఫరా చేయుట	200.00
3.	2023 -24 సం. నకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు(2) మనుషుల సర్వీసు కొరకు (01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100.00 (ఒక్కొక్క పోస్టుకు)
4	2023 -24 సం. నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పోస్టు(1) మనుషి సర్వీసు కొరకు (01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100.00 (ఒక్కొక్క పోస్టుకు)
5	2023-24 సం.నకు టెండరు పద్ధతిపై పి.డబ్ల్యు.యస్.ఆపరేటర్ పోస్టు(1)మనుషి సర్వీసుకొరకు (01-04-2023 నుండి 31-03-2024 వరకు)	100.00 (ఒక్కొక్క పోస్టుకు)
5.	2023-24 సం. నకు పంచాయితీకి పి.డబ్ల్యు.యస్. సామానులు సరఫరా చేయుట	200.00
6.	2023-24 సం. నకు పంచాయితీకి అవసరమగు చేతిపంపు సామానులు సరఫరా చేయుట	200.00

స్థలం: కారుమూరివారిపాలెం
తేది: 16-03-2023.

(సం/-) కె.యస్.రాజు,
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ,కారుమూరివారిపాలెం

బుడా వైస్ చైర్మన్‌గా మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్

ప్రజాశక్తి-బాపట్ల



బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్‌పర్సన్‌గా బాపట్ల మున్సిపల్ కమిషనర్ అన్నాప్రగడ భాను ప్రతాప్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లాలో బాపట్ల, రేపల్లె, వేమూరు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా గతేడాది డిసెంబర్ 26న మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రకటించింది. బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా మాజీ శాసనసభ్యులు రేపల్లె మండలం రావిఅనంతవరానికి చెందిన దేవినేని మల్లిఖార్జునరావును ప్రభుత్వం చైర్మన్‌గా నియమించింది. తాజాగా బుడా వైస్ చైర్మన్‌గా మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్‌ను నియమించింది. ఆయనకు పలువురు ప్రభుత్వ అధికారులు అభినందనలు తెలిపారు.

గేట్‌లో పంగులూరు విద్యార్థికి 200 ర్యాంక్

ప్రజాశక్తి-పంగులూరు



బుద్ధదేవ్ చౌదరి


గేట్ పరీక్షలో పంగులూరు విద్యార్థి వడ్లమూడి బుద్ధదేవ్ చౌదరి 200 ర్యాంకు సాధించాడు. 57.67 మార్కులతో ఆలిండియా 200 ర్యాంకు సాధించాడు. బుద్ధదేవ్ చౌదరి తండ్రి వేణు బాబు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. బుద్ధదేవ్ ఎనిమిదో తరగతి బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదివాడు. 9, 10 తరగతులు వినుకొండలోని గీతం స్కూల్లో చదివాడు. విజయవాడ నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి, ఆంధ్ర యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశాడు. ఆన్‌లైన్ కోచింగ్ తీసుకొని గేట్ రాశాడు. ఇందులో జనరల్ కేటగిరిలో 47.5 మార్కులు వస్తేనే క్వాలిఫై అవుతారు. అయితే బుద్ధదేవ్ 57.67 మార్కులు సాధించడం వల్ల జాతీయ స్థాయిలో 200 ర్యాంకు వచ్చింది. బుద్ధదేవ్ ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం పట్ల అతను తల్లిదండ్రులు, స్నేహితులు అభినందిస్తున్నారు.

ఇంగ్లీషు పరీక్షకు 418 మంది హాజరు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీషు పరీక్ష శుక్రవారం జరిగింది. పరీక్షకు 428 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 418 మంది హాజరయ్యారని, 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ యు రవికుమార్ తెలిపారు. శనివారం ఉదయం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వారికి ఇంగ్లీషు పరీక్ష జరుగుతుందన్నారు. ఇంకొల్లు సెంటర్‌లో 356 మంది పరీక్ష రాయనున్నట్లు రవికుమార్ వివరించారు.

21న ఆశా వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి-కర్లపాలెం: ఆశా వర్కర్ల పని భారాన్ని తగ్గించాలని, సంబంధంలేని పనులు చేయించరాదని, ఆశా వర్కర్ల నియామ కాలు ప్రభుత్వమే నిర్వహించాలని, అక్రమ తొలగింపులు, వేధింపులు ఆపాలని, రాజకీయ జోక్యం ఆపాలని కర్లపాలెం సిఐటియూ ప్రధాన కార్యదర్శి జంగం శామ్యూల్ అన్నారు. ఈ నెల 21వ తేదీన డిఎంహెచ్‌వో ఆఫీసు వద్ద జరిగే ధర్నా వినతిపత్రాన్ని శుక్రవారం కర్లపాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు ఆశవర్కర్ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని, విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయ డ్యూటీలు ఆశా వర్కర్లతో చేయించరాదని, ఆశావర్కర్స్‌కు సెలవులు మంజూరు చేయాలని అన్నారు. కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. 104 ఉద్యోగుల కోసం ఆశ వర్కర్లతో ఎలాంటి అదనపు ఖర్చులు చేయించరాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రాధిక, అమీరున్నీసా తదితరులు పాల్గొన్నారు.



కర్లపాలెం ప్రభుత్వ వైద్య అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్ యూనియన్, సిఐటియు సభ్యులు

పొలాల్లో నీరు.. రైతుకంట కన్నీరు


అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన ● మిర్చి కల్లాల్లో పరదాలపై నిలిచిన నీరు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

అకాల వర్షం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గురువారం ఆకాశం మేఘావృతమై కారు మబ్బులు కమ్మేయటంతో కల్లాల్లో ఉన్న మిరపకాయలను కాపాడుకునేందుకు రైతులు పరదాల కోసం పరుగులు తీశారు. దీంతో పరదాలకు బాగా డిమాండ్ పెరిగింది. అన్నదాతల అవకాశాన్ని ఆసరాగా తీసుకున్న కొందరు వ్యాపారులు అధిక ధరలకు పరదాలు విక్రయిస్తున్నారు. అర్ధరాత్రి ఉరుములతో కూడిన వర్షం ప్రారంభమైంది. దీంతో అర్ధరాత్రి కల్లాల్లోకి అన్నదాతలు పరుగులు తీశారు. పరదాలతో కాయలు తడవకుండా భద్రం చేశారు. ఇంకొల్లు, హనుమోజిపాలెం, జరుబులవారిపాలెం గ్రామాల్లో పొగాకు ఎక్కువగా రైతులు సాగు చేశారు. ఈ పాటికే పొగాకు ఆకులు దండేలకు ఆరబెట్టే పనిలో ఉన్నారు. ఆరిన ఆకు ఎక్కడ వర్షానికి తడిసిపోతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఉదయం కూడా వర్షం దంచి కొట్టింది. మిరప పొలాల్లో నీరు నిలిచి రైతులు ఇబ్బంది పడ్డారు. నిలిచిన నీటిని బయటకు పంపించే పనిలో నిమగ్నమయ్యారు.

పర్చూరు: అకాల వర్షం రైతులకు అపార నష్టం కలిగించింది. పంటలు చేతికివచ్చే సమయంలో ఊహించని విధంగా కురిసిన వర్షాలతో పంటలు మట్టిపాలవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వేకువ జామున నుంచి ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షానికి రైతులు హైరానా పడుతున్నారు. పొలాల్లోని కల్లాల్లో ఆరబెట్టిన మిరప పంట తడిసిపోకుండా పరదాలు కప్పుతున్నారు. ఆరుబయట పొగాకు తాళ్ళలో ఎండినవి తడిసిపోకుండా కొంతమేర జాగ్రత్త పడ్డారు. ఎక్కువ శాతం ఎండకపోవటం, ఒకేసారి వాటన్నింటినీ తీసుకువచ్చే అవకాశం లేకపోవటంతో కట్టిన పందిళ్ల కూలిపోయాయి. ఇటీవల నీరుపెట్టిన పొగాకు, మిరప తోటలు ఉరకెత్తుతాయని ఆందోళనకు గురవుతున్నారు. వర్షంలోనే చేలల్లో నీటిని బయటకు పంపేందుకు నానా తంటాలు పడుతున్నారు. శుక్రవారం విడతలు విడతలుగా వర్షం పడుతూనే ఉంది. ఇదే విధంగా కొనసాగితే కల్లాల్లో మిర్చి తడిసిపోయి బూజుపట్టే ప్రమాదం ఉందని రైతులు భయపడుతున్నారు. చేలో కోతదశలో ఉన్న మిర్చి వర్షానికి తడవటం వల్ల రంగుమారి నాణ్యత దెబ్బతినటంతో పాటు దిగుబడి తక్కువ వస్తుందని చెబుతున్నారు. వైట్ బర్లీ పొగాకు తడిసిపోవటం వల్ల మడ్డి కారిపోవటంతో పాటు దిగుబడి తగ్గుతుంది. దీని వలన ఎక్కువ ధర వచ్చే అవకాశం ఉండదని రైతులు మనోవేదనకు గురవుతున్నారు.

పిట్టలవానిపాలెం: గత రాత్రి కురిసిన వర్షాలకు గాను పిట్టలవానిపాలెం మండలంలో వేసిన వేరుశనగ, మినుము, పెసర పైర్లకు, కోతకు వచ్చి కోసిన పొలాలలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ సహాయకులు సుదర్శన్ అన్నారు. నీటిని పొలాలలో నిలవనీయకుండా బయటకు పంపించాలని పేర్కొన్నారు. నేలలోని తేమ అధికంగా ఉన్నప్పుడు ఇనపధాతు లోపం వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ రైతులు గగ్గోలు పెడుతుంటే వ్యవసాయ అధికారి మాత్రం కనిపించటం లేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఫోన్ ద్వారా సంప్రదిద్దాం అంటే స్పందన లేదని రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



కల్లాల్లో పరదాలపై నిలిచిన వర్షపు నీరు



మిర్చి పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపుతున్న రైతులు

పొలాల్లో నీరు లేకుండా చూడాలి

భారీ వర్షాలు కురిసినట్లయితే పొలాలలో నీరు నిలబడకుండా రైతులందరూ తగు చర్యలు తీసుకోవాలని చెరుకుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రాంబట్లపాలెంలో మిర్చి, మినుము పొలాలను సందర్శించారు. శుక్రవారం వర్షాలు కురవడంతో పాటు, మరి రెండు రోజులు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో మండల పరిధిలోని పలు గ్రామాలలో మినుము, పెసర, మొక్కజొన్న, మిర్చి పంటల రైతులు చేలలో నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. నీరు నిలబడితే మినుము, పెసర పైర్లలో 20 కేజీల యూరియా, 5 కేజీల పొటాష్‌ను కలిపి వెదజల్లుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పొలానికి 50 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్ కలిపి పైపాటుగా వేసుకోవాలని సూచించారు. కోతకు వచ్చిన పొలాలను వర్షాలు తగ్గిన తర్వాత మాత్రమే కోయాలని పేర్కొన్నారు.



పర్చూరు ప్రాంతంలో మిర్చి పొలాల్లో నిలిచిన నీరు



పిట్టలవానిపాలెం వర్షానికి తడిసిన పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ సహాయకులు

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని బాపట్ల జూనియర్ కళాశాల, సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ వున్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూకపరింటెండెంట్స్, ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఉండరాదని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలులో ఉన్నందున ఎవరూ గుంపులుగా ఉండకూడదని అన్నారు. తగిన ఎస్కార్ట్‌తో ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ప్రవేశించే విద్యార్థులు, ఇన్విజిలేటర్‌లను, ఇతర సిబ్బందిని తనిఖీ చేసి మొబైల్ ఫోన్‌లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు తమ విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

అభివృద్ధికి ఆస్కారం లేని రాష్ట్ర బడ్జెట్: సిపిఎం

ప్రజాశక్తి-రేపల్లె

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి నిల్, అప్పులు ఫుల్ అన్నట్లుగా ఉందని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 24 వేల మందికి ఉపాధి కల్పించామని ప్రభుత్వం బడ్జెట్లో చెప్పుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. యువతకి ఉపాధి చూపటం లేదన్నారు. కనీసం డీఎస్సీ పరీక్షలు పెడతామని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇవ్వాల్సిన ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలు కూడా చేయలేదు. జాబ్ క్యాలెండర్ ఊసేలేదు, ఉపాధి హామీకి రాష్ట్ర ప్రభుత్వ వాటా 10శాతం సుమారు 500 కోట్లు కేటాయించాల్సి ఉంది. కానీ అదే ఉపాధి పథకంలో హౌసింగ్ స్కీం కింద రూ.30 వేలు సామగ్రి పేరుతో బదలాయించడం అంటే ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవటమేనని అన్నారు. సంవత్సరానికి 28 వేల కోట్ల రూపాయలు సంవత్సరానికి అప్పుల మీద వడ్డీలు కట్టడానికి సరిపోతోందని అన్నారు. రూ.2.79 లక్షల కోట్ల బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధికి రూ.30 వేల కోట్లు మాత్రమే మూలధనం పెట్టుబడిగా కేటాయించారు. గత సంవత్సరం మూలధనం పెట్టుబడి రూ.32 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేసింది రూ.16 వేల కోట్లు మాత్రమేనని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల కోసం, విశాఖ స్టీల్‌ను కాపాడుకోవటానికి, విద్య, వైద్యానికి స్పష్టంగా కేటాయింపులు లేవని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కె ఆశీర్వాదం, జి దానియేలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి మణిలాల్

నింగిలో మబ్బులు.. రైతుల్లో గుబులు..

- రోడ్లపైనే ధాన్యం రాసులు
- కొనుగోలు చేయలేమని చేతులేస్తిన అధికారులు
- వర్ష సూచనతో ఆందోళన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గత రెండు రోజులుగా ఆకాశంలో మబ్బులు కమ్మి ఉన్నాయి. అప్పుడప్పుడు చిరు జల్లులు పడుతున్నాయి. దీంతో రైతుల గుండెల్లో గుబులు పుడుతోంది. రైతులు పండించిన ధాన్యం కల్లాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆకాశంలో మబ్బులు చూసి రైతులు ఆవేదన చెందుతున్నారు. మండల పరిధిలోని కనపర్తి రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. దీంతో రైతులు విలవిల లాడుతున్నారు రోజుకు ఒక్క లారీ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం లేదు. లక్షలాది క్వింటాల ధాన్యాన్ని రోడ్లపైనే పోసి కాపాడుకోలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేయడం లేదని అధికారులు తెలిపినట్లు సమాచారం. ఓ ప్రక్క ధాన్యం కొనుగోలు కాక మరో ప్రక్క వర్షం భయంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ఆకాశంలో మబ్బులు కమ్మడంతో ధాన్యాన్ని కాపాడుకొనేందుకు రైతులు పరుగులు తీస్తున్నారు. ధాన్యాన్ని పట్టలతో కప్పి ఉంచుతున్నారు.



గోతాలకు నింపుతున్న ధాన్యం




వర్షానికి తడవకుండా పట్టలు కప్పిన ధాన్యం రాసి

ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

జె.జెయంతిబాబు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

రైతులు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేస్తామని, రైతుకు అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించింది. రైతులకు భరోసా కల్పించేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతు భరోసా కేంద్రాలు రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడడం లేదు. ఈ కేంద్రాల్లో ధాన్యాన్ని నామమాత్రంగానే కొనుగోలు చేశారు. ఇప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. కొనేవారు లేక లక్షక్వింటాళ్లకు పైగా రైతులు రోడ్లపై ఆరబెట్టుకున్నారు. ఒకప్రక్క కొనుగోలు లేక మరో ప్రక్క భారీవర్ష సూచనతో రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదముంది. తక్షణమే ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి అభినందనలు తెలుపుతున్న ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించడంతో ఒంగోలులో సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల

పేదలకు అన్నదానం

చీమకుర్తి: చీమకుర్తి తహశీల్దారు పిన్నికమధుసూదనరావు తన పుట్టినరోజు సందర్భంగా 200మంది పేదలకు అన్నదానం చేశారు.శివం పౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తను పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శివం పౌండేషన్‌ను అభినందించారు. సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు పిన్నిక మధుసూదనరావు, సావిత్రి దంపతులు భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివం పౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడిహరి, ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు,యువనాయకులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, మారెళ్ళ వివేకానంద, తన్నీరు సురేష్, బి.రామకృష్ణ పాల్గొన్నారు.




అన్నదానం చేస్తున్న తహశీల్దారు మధుసూదనరావు

'వెలిగొండ'కు ఒరిగేదేమీ లేదు

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం




వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 101.47 కోట్లు కేటాయించడం పట్ల ఒరిగేదేమీ లేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి పెదవి విరిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆగష్టు చివరి నాటికి రెండు టన్నెల్ల నిర్మాణం పూర్తి చేసి రైతాంగానికి సాగు, తాగునీరు అందిస్తామని చెప్పి తీరా బడ్జెట్‌లో రూ. 101.47 కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిధులు విద్యుత్ బిల్లులకు, జీత భత్యాలకు కూడా సరిపోవని పేర్కొన్నారు. గత ఏడాది ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్‌లో రూ. 856.15 కోట్లు కేటాయించినా కేవలం రూ. 256.15 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బడ్జెట్‌లో రూ. మూడు వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగు, తాగునీరు ఇవ్వాలని వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-మార్కాపురం

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పాలిట ఆపద్బాంధవుడని మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి కొనియాడారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తున్నారన్నారు. బాధితులకు సిఎం సహాయ నిధి నుంచి నిధులు ఇచ్చేందుకు సహకరిస్తున్నారన్నారు. మార్కాపురం నియోజకవర్గం పరిధిలోని మద్దెల తులసికి రూ. 40వేలు, గాలి నాసరయ్యకు రూ. 1.20లక్షలు సిఎం సహాయనిధి నుంచి నిధులు మంజూరయ్యాయి. బాధితులకు జంకె వెంకటరెడ్డి శుక్రవారం చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నలబోతుల కొండయ్య, వైసిపి నాయకులు మమందటి మహేశ్వరరెడ్డి, కోలగట్ల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న జంకె వెంకటరెడ్డి

గ్రామాల్లో తీరిన తాగునీటి సమస్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ దృష్టి సారించారు. దీంతో గ్రామాలకు సాగర్ జలాలు అందుతున్నాయి. పుల్లలచెరువు మండలంలో ఇటీవల నీటి సమస్యపై ప్రజలు నిరసన తెలిపారు. దీంతో సమస్య పరిష్కారం దిశగా మంత్రి సురేష్ అధికారులను ఆదేశించడంతో తక్షణ చర్యలు చేపట్టారు. ముటుకుల గ్రామంలోని ఎస్ఎస్ ట్యాంక్ నుంచి సాగర్ నీటిని గ్రామాలకు చేర్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కదిలిన అధికార యంత్రాంగం పైపులైన్ల మరమ్మతులు చేపట్టి పలు గ్రామాలకు నీటి సరఫరాను చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం చాపలమడుగు, సి కొత్తపల్లి వరకు సాగర్ జలాలను సరఫరా చేశారు.



సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు పేస్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి పాలిటెక్నిక్ వాలీబాల్ సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ మేరకు సురేష్‌ను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కళాశాలలో ట్రిపుల్ ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సురేష్ ఈనెల హైదరాబాదులో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభను కనబరిచి సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. సురేష్ భవిష్యత్తులో కూడా వాలీబాల్ పోటీలలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కోటిరెడ్డి, స్టూడెంట్స్ డీన్ వీరాంజనేయులు, ఎఐ రమణబాబు, ఫిజికల్ డైరెక్టర్ రవీంద్ర, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సురేష్‌కు అభినందనలు తెలిపారు.

గృహ నిర్మాణాలపై సమీక్ష

ప్రజాశక్తి-దర్శి

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మెప్మా పీడీ రవికుమార్ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఈనెల ఆఖరు నాటికి జగనన్న కాలనీ లేఅవుట్ల లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కూడా సరఫరా చేయాలన్నారు. వేసవిలో నీటి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ సబ్బీర్‌బాషా, ఇఒఆర్‌డి శోభనబాబు, సచివాలయ రెవెన్యూ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు వసూలు చేయాలి

ప్రజాశక్తి-ముండ్లమూరు

విద్యుత్ పెండింగ్ బకాయిలను వెంటనే వసూలు చేయాలని విద్యుత్ దర్శి ఎడిఇ కె పిచ్చయ్య తెలిపారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఇ మాట్లాడుతూ మండలంలో రూ.1.20 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నట్లు తెలిపారు. సిబ్బంది బకాయిలపై దృష్టి సారించి వసూలు చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున రైతులు పొలాలో స్తంభాలకు వేసిన వైర్లను పట్టుకోకుండా విద్యుత్ మోటర్లు వేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ కె.భూరాజు, లైన్‌మెన్లు ఆంజనేయులు , కోటేశ్వరరావు,పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుపై విచారణ

ప్రజాశక్తి-ముండ్లమూరు

శంకరాపురంగ్రామంలో సచివాలయ కన్వీనర్ మేడికొండ జయంతి ఇంటి వద్ద గతనెల 23న జెడ్‌పిటిసి టి.రత్నరాజుపై మేడికొండ నారాయణ స్వామి, ఆయన భార్య దాడి చేశారు. ఈ ఘటనపై పోలీసులు ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అందులో దర్శి డిఎస్‌పి నారాయణ స్వామి శుక్రవారం ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసుపై విచారణ జరిపారు. శంకరాపురం వచ్చి ఘటనా పరిశీలించి సాక్షులను విచారించారు.

15వ వార్డులో పారిశుధ్యపనులు

ప్రజాశక్తి-కనిగిరి

అకాలవర్షాలతో నష్టం జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీలోని 15వ వార్డులో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కార్మికుల చేత పారిశుధ్య పనులను చేయించి సమస్యలేకుండా చూశారు. పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని దేవరాజుగట్టు భరోసా కేంద్రాన్ని ఎఒ కె.బుజ్జిబాయి శుక్రవారం సందర్శించారు. అనంతరం 2022-23 రబీ సీజన్‌కి సంబంధించిన పంట నమోదు జాబితాపై సోషల్ ఆడిట్ పెట్టి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో వ్యవసాయ సహాయకులు పంట నమోదు లిస్టును చదివి వినిపించారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే సరి చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పట్టు సహాయకుడు చిన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శనగ పంట పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

శనగ రైతులు భూమిలో తడి ఆరిన తరువాత పైరును కోసుకోవాలని ఎఒ జి స్వర్ణలత తెలిపారు. గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాలకు తడిగిన శనగ పైరును శుక్రవారం పరిశీలించారు. కారుమంచి, కొణిజేడు గ్రామాలలో శనగ పైరును పరిశీలించి రైతులకు శనగ పైరును కాపాడుకోవాల్సిన విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, రైతుభరోసా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల పరిధిలోని బుడ్డపల్లి గ్రామంలో శ్రీసీతాలక్ష్మణ హనుమత్ సమేత రామచంద్రస్వామి నూతన జీవ ధ్వజ శిఖర కలశ ప్రతిష్టామహొత్సవం, మహా కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట గోపుర శిఖర కలశ ప్రతిష్ట మహకుంభాభిషేకం, ధ్వజస్థంభ ప్రతిష్ట శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉప్పల ప్రసాద్‌స్వామి ఆధ్వర్యంలో ఓరుగంటి సీతారామశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లూ చారిటబుల్ పౌండేషన్ ఛైర్మన్ అల్లూ వెంకటరెడ్డి ధ్వజ స్తంభాన్ని బహూకరించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎరువుల దుకాణాలలో స్టాక్‌కు సంబంధించిన బిల్లులు లేకపోవడంతో రూ. 2,40, 733 ఎరువులు, మందుల విక్రయాలు నిలిపివేసినట్లు మార్కాపురం ఎడిఎ రమాదేవి తెలిపారు. మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టాక్‌కు సంబంధించిన అన్ని రకాల బిల్లులు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం టెక్నికల్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, మార్కాపురం ఎఒ శ్రీనివాస్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎఒ పెద్ద వెంకటేశ్వర్లు, పుల్లలచెరువు ఎఒ సుధీర్ బాబు పాల్గొన్నారు.

రూ.15వేల నగదు అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని గోళ్లవిడిపి గ్రామంలో పిడుగు పాటుకు గురై మత్యువాత పడిన పోలు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని అధికారులు శుక్రవారం పరామర్శించారు. వైఎస్‌ఆర్ భీమా పథకంలో భాగంగా మట్టి ఖర్చుల నిమిత్తం మృతుడి భార్యకు పోలు కాశమ్మకు రూ. 15 వేలు నగదు అందజేశారు. ఎంపిటిసి వెంకటేశ్వరరెడ్డి రూ. 5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రంగ సుబ్బారాయుడు, వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ లక్ష్మిరెడ్డి, ఎపిఎం మూల వెంకిరెడ్డి, ఇఒపిఆర్‌డి రామసుబ్బారెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కన్నుల పండువగా రథోత్సవం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని గార్లదిన్నె వెలుగొండ శ్రీవెంకటేశ్వర స్వామి రథోత్సవం శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు పెద్దఎత్తున విచ్చేశారు. దీంతో వీధులల్లో జనరద్దీ ఏర్పడింది. ఆలయ ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, ఛైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రథోత్సవాన్ని నిర్వహించారు. ఎస్ఐ కె.దీపిక ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సదస్సుల నిర్వహణలో 'జార్జి విద్యా సంస్థలు' ముందంజ

రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆనందరావు

ప్రజాశక్తి-మార్కాపురం

ఇంజినీరింగ్ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేలా అవగాహన సదస్సులు నిర్వహించడంలో డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాల ముందంజలో ఉందని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎ.ఆనందరావు కొనియాడారు. గత 17 సంవత్సరాలుగా విద్యార్థులను సాంకేతిక వైపు పరుగులు పెట్టించడం చిన్న విషయం కాదన్నారు. స్థానిక డాక్టర్ శామ్యూల్ జార్జ్ ఇంజినీరింగ్ కాలేజీలో 17వ టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఎమర్జ్-2023 శుక్రవారం ప్రారభమైంది. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా పాల్గొన్న జెఎన్‌టియు కాకినాడ డైరెక్టర్ ఇంక్యూబిషన్



మాట్లాడుతున్న వైస్ చాన్స్‌లర్ ఆనందరావు

సెంటర్ డాక్టర్ కె.వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల్లో విద్యార్థులు నాలెడ్జి పెంచుకోవచ్చన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు ఇలాంటి సదస్సుల ద్వారా పెంచుకోవాలన్నారు. ముందుగా ఎమర్జ్ 2023 సౌవనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో కన్వీనర్ డాక్టర్ సాధు నాయక్ ఎమర్జ్ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టారు. సుమారు 200 పేపర్లు మరియు 50 పోస్టర్‌లు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. కన్వీనర్ ప్రొఫెసర్ ఆది సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. టెక్నికల్ ప్రజెంటేషన్స్‌కు జడ్జిలుగా నంద్యాల ఆర్‌జిఎం డాక్టర్ తిరుపతిరెడ్డి, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల నుంచి డాక్టర్ బల్ల సత్యనారాయణ, కడప కెఎస్‌ఆర్ఎం నుంచి డాక్టర్ ప్రతాప్‌రెడ్డి, కెఎల్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ పకీరప్ప వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఇఇ విభాగ అధిపతి ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలను పాటించాలి : సర్పంచి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఎంతగానో దోహదపడతాయని టంగు టూరు సర్పంచి మద్దిరాల మమత పేర్కొన్నారు. టంగుటూరులోని విష్ణాలయం వీధి, చెల్లెమ్మ తోట, వైశ్య బజార్ దాదాపు 11 ప్రాంతాలలో సూచిక బోర్డులను పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది బుధవారం ఏర్పాటు చేశారు. స్థానిక ఆర్‌ఆర్ కాంప్లెక్స్ లోని శ్రీదేవి మెడికల్స్ వారి ఆర్థిక సహకారంతో ఈ సూచిక బోర్డులను పంచాయతీ కార్యదర్శి నరా జగదీష్ బాబు సూచనల మేరకు ఏర్పాటు చేశారు. సర్పంచి మద్దిరాల మమత, ఉపసర్పంచి మక్కెన కోటేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పలువురు సూచిక బోర్డులను


సూచిక బోర్డులను ప్రారంభిస్తున్న సర్పంచి

ప్రారంభించారు. అనంతరం పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కామని వెంకట్రావు, రాచపూడి మస్తానయ్య, పంచాయతీ కార్యాలయ సిబ్బంది కోట రవికుమార్, ఎఎస్ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి- జరుగుమల్లి

మండల పరిధిలోని పైడిపాడు గ్రామ సచివాలయంలో మండల ప్రతేక అధికారి గ్రంధి మాధవి, ఎంపిడిఒ రామకృష్ణ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కాఫీ విత్ క్లాష్ మిత్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రతేక అధికారి గ్రంధి మాధవి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామంలో తడిచెత్త, పొడి చెత్త కార్యక్రమాన్ని సచివాయ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం జగనన్న గృహ అబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉగాది


అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ చేస్తున్న మాధవి

నాటికి గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ ఎఇ అవినాష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రమేష్, ఈఒపిఆర్‌డి శ్రీనివాసరావు, సచివాయ కార్యదర్శి జె.రవిబాబు అంగన్‌వాడీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-మార్కాపురం

తూర్పు రాయలసీమ పట్టభద్ర నియోజకవర్గ నుంచి టిడిపి అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్ గెలుపును హర్షిస్తూ టిడిపి శ్రేణులు సంబరాలు జరిపారు. స్థానిక కంభం బస్టాండు సెంటరులో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మట్టం వెంకటేశ్వర్లు, నంబుల లక్ష్మయ్య, నాగూర్, పెద్దక్క, పోరుమామిళ్ల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ముండ్లమూరు :** తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపును హర్షిస్తూ టిడిపి మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక బస్టాండు సెంటర్‌లోని ఎన్‌టిఆర్ బొమ్మ సెంటర్ వద్ద కేక్ కట్ చేశారు. బాణాసంచా కాల్సి సంభరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మందలపు వెంకట్రావు, మాజీ జెడ్‌పిటిసి వరగాని పౌలు, నాగరాజు, సర్పంచులు కూరపాటి నారాయణస్వామి, సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు మానం నరసింహరావు, ఇందూరు పిచ్చిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు వీరపనేని రంగా, సుంకర రాఘవరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు. **దర్శి :** తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గెలుపును హర్షిస్తూ ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో కేట్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, నగరపంచాయితీ ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, నాయకులు స్టీవేన్,


మార్కాపురంలో సంబరాలు చేస్తున్న టిడిపి నాయకులు

కొండారెడ్డి, సుబ్బారావు,రామయ్య, మారెళ్ల వెంకటేశ్వర్లు, శోభారాణి, మస్తాన్‌వలి, శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అర్ధవీడు : ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించిన హర్షిస్తూ టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణా సంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు షేక్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పొదిలి :** తూర్పు రాయలసీమ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి గెలుపు దిశగా ప్రయణించడాన్ని హర్షిస్తూ టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సయ్యద్ ఇమాంసా, టిడిపి, నాయకులు పాల్గొన్నారు. **తర్లుపాడు :** తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపును హర్షిస్తూ టిడిపి శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ ఉపాధ్యక్షుడు ఎస్‌కె.ఖైరు, తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, నాయకులు ఈర్ల కాశయ్య, ఈర్ల శ్రీను, ఎస్‌కె.ఖాసింవలి, ఎస్‌కె.రఫీ పాల్గొన్నారు.**కంభంరూరల్ :** తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపును హర్షిస్తూ టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..**కొనకనమిట్ల :** తూర్పు, రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపును హర్షిస్తూ టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి, నిశనం డేవిడ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**శింగరాయకొండ :** పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గెలుపు దిశగా ప్రయణించడాన్ని హర్షిస్తూ టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా ఘటనా స్థలానికి చేరుకొని ఎన్నికల కోడ్ అమల్లో ఉందని బాణసంచా కాల్చరాదని తెలిపారు. అయినప్పటికీ టిడిపి నాయకులు బాణసంచా పేల్చారు. దీంతో నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య ,చీమకుర్తి కష్ణ , సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు , మందలపు గాంధీ చౌదరి, మించల బ్రహ్మయ్య ,గాలి హరిబాబు, షేక్ సనావుల్లా , షేక్ బచ్చే, షేక్ యస్దాని, ఇమ్మడిశెట్టి రామారావు, సుదర్శి ప్రసాద్ రావు, శీలం సుబ్రహ్మణ్యం, రావులపల్లి వెంకట్రావు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** ఎమ్మెల్సీ పటభద్రుల నియోజక వర్గం నుంచి టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించడంతో టిడిపి నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, నాగేంద్రబాబు, ఈదర మల్లయ్య, రావికింది సుబ్బరత్నం, షేక్ మాబు, ఇస్మాయిల్, బాషా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముగిసిన తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు

ఉత్తమ ప్రదర్శనగా కమనీయం ● ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా వెండి అంచులు ● తృతీయ ఉత్తమ ప్రదర్శనగా కొండంత అండ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్


పురాతన కాలం నాటి ఆచారాలను, సంప్రదాయాలను, జీవన విధానాలు అంతరించిపోకుండా భావితరాలకు అందించడానికి శ్రీకారం రోటరీ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 13వ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు వీక్షకులను ఆలోచింపచేశాయి. మూడు రోజుల పాటు మార్టూరులో నిర్వహించిన జాతీయ స్థాయి నాటికల పోటీలు గురువారం అర్ధరాత్రితో ముగిశాయి. ఈ పోటీల్లో శ్రీ సద్గురు కళానిలయం సమర్పణలో బసవరాజు జయశంకర్ దర్శకత్వంలో మునిపల్లె విద్యాధర్ రచించిన కమనీయం నాటిక ఉత్తమ ప్రదర్శనగా ఎంపికయ్యింది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి సమర్పణలో గంగోత్రి సాయి దర్శకత్వంలో వల్లూరు శివప్రసాద్ రచించిన వెండి అంచులు, తృతీయ ఉత్తమ ప్రదర్శనగా కొండంత అండ నాటికలను న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ప్రొఫెసర్ పివి రామ్ కుమార్, ఆకురాతి మురళీకృష్ణ, కె కాంతారావు ఎంపిక చేశారు.

ఉత్తమ నటులు వీరే..

ఉత్తమ నటుడిగా కొత్తపరిమళం నాటికలో ఇండియన్ ఆర్మీ కెప్టెన్ డాక్టర్ గోపాల్ పాత్రధారి బి శోభన్‌బాబు, ఉత్తమ సహాయ నటులుగా కొండంత అండ నాటికలో భూషి పాత్రధారి చిన ఆదాం, షఫీ, ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్‌గా ప్రక్షాళన నాటికలో వెంకట్రావు పాత్రధారి పున్నయ్య చౌదరి ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా కమనీయం నాటికలో రామలక్ష్మి పాత్రాదారి జి లహరి, ఉత్తమ హాస్యనటుడుగా రాజ రాజ చోరులు సత్యానందం పాత్రధారి మండవ సోమయ్య, ఉత్తమ విలన్‌గా కొత్తపరిమళం నాటికలో ఉస్మాన్ ఖాన్ పాత్రధారి బి చలంను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు.

ఉత్తమ దర్శకుడు..

ఉత్తమ దర్శకుడిగా గంగోత్రి సాయి (వెండి అంచులు నాటిక), ఉత్తమ రచయిత మునిపల్లె విద్యాధర్ (కమనీయం నాటిక) ఎంపికయ్యారు. ప్రత్యేక బహుమతులను ప్రేమతో నాన్న నాటికలో లావణ్య పాత్రాధారి సురభి ప్రభావతి, శవరంజనిలో సింహచలం పాత్రధారి ఎం రాంబాబు, చేతివ్రాత నాటికలో గోవిందరాజులు పాత్ర పోషించిన పి భద్రేశ్వరరావు, పక్కింటి మొగుడు నాటికలో సీతాపతి పాత్రధారి ఎంవి శేషయ్య, పక్కింటి మొగుడు నాటికలో సీత పాత్రధారి లలితలను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు. విజేతలకు శ్రీకారం రోటరీ కన్వీనర్ ఎఫర్ట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాష్టి మోహనరావు, శ్రీకారం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, జాష్టి అనురాధ, రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్ష కార్యదర్శులు కొర్రపాటి కాజారావు కుర్రా వెంకటరామయ్య రోటరీ సభ్యులు బహుమతులను అందజేశారు. ఈ నాటిక పోటీలలో పాల్గొన్న ప్రతి కళాకారుడికి శ్రీకారం-రోటరీ కళాపరిషత్ ఆధ్వర్యంలో నగదు బహుమతి అందించారు. ఈ నాటికల పోటీలను విజయంతం చేసిన కళాకారులు, కళాభిమానులకు శ్రీకారం కన్వీనర్ జాష్టి మోహనరావు అభినందనలు తెలిపారు.



కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు

ప్రజాశక్తి-పర్చూరు

అంకితభావం, నిబద్ధతతో పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని డిఇఒ పివిజె రామారావు ఆదేశించారు. ఇన్విజిలేటర్లతో సమన్వయం, సహకారంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. సెల్ ఫోను పరీక్షా కేంద్రాల ఆవరణలో ఎవరి వద్ద కనిపించినా వేటు తప్పదని అన్నారు. విచారణలు, తాఖీదులు ఉండవని చెప్పారు. పర్చూరు రోటరీ భవనంలో శుక్రవారం పర్చూరు డివిజన్‌లోని పదో తరగతి పరీక్షల డిపార్ట్‌మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణలో పొరపాట్లకు బాధ్యులను చేస్తూ గత సంవత్సరం 100 మంది కి పైగా సస్పెన్షన్‌కు గురయ్యారన్న సంగతిని గుర్తు చేశారు. వారిలో కొందరికి ఇప్పటికీ పోస్టింగులు లేవని అన్నారు. పరీక్షల నిర్వహణ పై ప్రసార మాధ్యమాలు, రాజకీయ నాయకుల దృష్టి ఉంటుందన్న సంగతిని గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రశ్నాపత్రాలు బయటకు వస్తే ఏ సెంటర్ నుంచి వచ్చాయో గుర్తించే వెసులు బాటు ఉందని, అలా జరిగితే అక్కడ విధులు నిర్వహించే అధికారులపై వేటు పడుతుందని హెచ్చరించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిస్థితులను తెలుసు కోవాలని సూచించారు. నిర్దేశించిన విధంగా వసతులు, సౌకర్యాలు లేకుంటే వెంటనే ఏర్పాట్లు చూసుకోవాలని అన్నారు. వాటిని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అన్నారు. జిల్లాలో 17,344 మంది పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు. వారి కోసం బాపట్ల డివిజన్‌లో 50, పర్చూరు డివిజన్‌లో 53 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉప విద్యా శాఖాధికారులు ఎ కిరణ్‌కుమార్, జి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారులు డి నాగేశ్వరరావు, పి సుబ్రహ్మణ్యేశ్వరరావు, సాయి, సాదిక్ పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల పట్టణ ప్రజలు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బాపట్ల పట్టణ శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కార్యకలాపాలను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు భారతదేశం వ్యాప్తంగా అనేక బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారు అందించే సేవలు ఉన్నతంగా ఉంటాయని అన్నారు. బాపట్ల ప్రజలు వారి ధనాన్ని డిపాజిట్ చేసుకోవడానికి, వివిధ రకాలైన రుణ సదుపాయాలు పొందడానికి సౌకర్యవంతమైన సేవలు అందిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల పట్టణ ప్రజలు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీనివాస్, బాపట్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ పి కృష్ణయ్య, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జోనల్ మేనేజర్ జివిఎస్‌డి ప్రసాద్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎ రజనీ కుమార్, బాపట్ల బ్రాంచ్ మేనేజర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బాపట్ల పట్టణ శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

యువత ప్రశ్నించడం నేర్చుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి-బాపట్ల

యువతను సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులనుచేసి ప్రజా సమస్యలపై ప్రశ్నించే దిశగా సిపిఎం పట్టణ, గ్రామ శాఖలు కృషి చేయాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. శుక్రవారం బాపట్ల పట్టణం ఉప్పరపాలెంలో జరిగిన పార్టీ శాఖ సమావేశంలో గంగయ్య మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి కమ్యూనిస్టు భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్న కమ్యూనిస్టు భావాలతో చివుకుల శేషశాస్త్రి వంటి ఉద్దండులైన కమ్యూనిస్టులకు ఆశ్రయం కల్పించిన బాపట్ల ఉప్పరపాలెం కమ్యూనిస్టులకు పోతుగడ్డగా నిలిచిందని గంగయ్య గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు యువతను సిపిఎం పట్ల ఆకర్షితులను చేయాలన్నారు. ప్రజాహితానికి కమ్యూనిస్టు ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ సభ్యులు, నాయకులు కృషి చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ బాపట్ల ఉప్పరపాలెం అంటేనే కమ్యూనిస్టులకు పుట్టినిల్లని అన్నారు. ఉప్పరపాలెనికి చెందిన వారెందరో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఎదురు తిరిగి పోరాడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. తిరిగి అదే ఉద్యమ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్లో పాల్గొనే దిశగా నేటి యువతరంలో చైతన్యం కల్పించాలని కోరారు. ఆ దిశగా ఈ శాఖకు చెందిన పార్టీ సభ్యులు నాయకులు శక్తివంచన లేకుండా సిపిఎం బలోపేతానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో శాఖ కార్యదర్శి షేక్ మహబూబ్ సుభాని, పార్టీ నాయకులు రాజు, వెంకటరెడ్డి, అక్కల రంగారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య


అద్దంకి బస్టాండు వద్ద ఎస్‌డబ్ల్యుఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-అద్దంకి

ఆర్టీసి పరిరక్షణ వారోత్సవం, అద్దంకి ఏఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ పిలుపు మేరకు అద్దంకి డిపోలో ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో డి గంగాధర్ అధ్యక్షతన ఆర్టీసి రక్షణ కోసం నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన ప్రజల డబ్బుతో సమకూర్చిన ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ చర్యలను, ఉద్యోగ, కార్మికులతో ప్రజలంతా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసిన బస్టాండులను ప్రైవేటు వారికి అప్పనంగా ఇచ్చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని తాము ఏ మాత్రం ఒప్పుకోనేది లేదని స్పష్టం చేశారు. ఈ ప్రయత్నానికి సోదర సంఘాలు కలిసి రావాలని కోరారు. 2017 ఆర్‌పిఎస్ ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, బకాయి ఉన్న డిఎలు వెంటనే చెల్లించాలని, డీజిల్‌పై పన్నులు తగ్గించాలని కోరారు. కొత్త బస్సుల కొనుగోలుకు ప్రభుత్వం సహకరించాలని, కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సులకు ఇచ్చే రాయితీని నేరుగా ఆర్టీసికి చెల్లించాలని, ఎన్‌క్యాష్‌మెంటు వెంటనే చెల్లించాలని, కార్మికులకు రావలసిన వివిధ అలవెన్సులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతిరెడ్డి, డిపివి సుబ్బారావు, ఏఎల్‌ఎన్ రెడ్డి, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



పంగులూరులో వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొట్టిపాటి

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే గొట్టిపాటి

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు గ్రామంలోని స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో దొప్పలపూడి బసవయ్య, అనంతలక్ష్మి దంపతుల కుమారుని వివాహ వేడుకకు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం చందలూరు గ్రామంలో బాపట్ల పార్లమెంటు రైతు విభాగం ఉపాధ్యక్షులు, పంగులూరు మాజీ జెడ్పీటీసీ సభ్యులు కరి వెంకటసుబ్బారావు మనవరాలు నిశ్చయ తాంబూలాల వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలి: ఆమంచి

ప్రజాశక్తి-కారంచేడు

వాలంటీర్లు, గృహ సారథుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి పర్చూరు ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం కారంచేడు మండలం దగ్గుబాటి కళ్యాణ మండపంలో కారంచేడు మండలం పరిధిలో నూతనంగా నియమించబడిన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు అందరూ కలిసి ముఖ్యమంత్రి జగన్ ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు వైసిపి పరిశీలకులు చుండూరి రవి, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, కారంచేడు వైస్ ఎంపీపీ సుబ్బారావు, జడ్పీటీసీ యార్లగడ్డ రజని, పర్చూరు ఏఎంసీ చైర్మన్ జువ్వ శివరాం, స్వర్ణ సర్పంచ్ మధుసూదన్ గారు, వీరన్నపాలెం సొసైటీ ప్రెసిడెంట్ లక్ష్మణ్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ముల్లా నూర్ అహ్మద్, ఆదిపూడి సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రం లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, సచివాలయం కన్వీనర్, యార్లగడ్డ పాపారావు, మాజీ జడ్పిటిసి దగ్గుబాటి రామకృష్ణ, సుబ్బరాయుడు, వై బుల్లిబాబు, జి బాబురావు, బసవయ్య, వీరన్నపాలెం సర్పంచ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు పిఎసిఎస్ ద్వారా శనగల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఇంకొల్లు మార్కెట్ యార్డులో ఇంకొల్లు పిఎసిఎస్ చైర్మన్ అంబటి హరనాథ్‌బాబు కొనుగోలును ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.5,335లకు రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రావి పేరయ్య, భవనం రవీంద్రారెడ్డి, సిఇఒ నల్లూరి తిరుపతిరాయుడు, క్లర్క్ బండారు యశ్వంత్ తేజ, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

సరైన ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సరియైన ప్రణాళిక, సమయపాలన ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని డైట్ లెక్చరర్ ఫాహమిదా బేగం విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాలలో మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎటువంటి బెరుకు, భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరవ్వాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లాజర్, ఉపాధ్యాయులు పి లక్ష్మీనారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-పొదిలి

వర్షం నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. స్థానిక వీరిశెట్టి జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాసే తీరును గమ నించారు. అనంతరం రెవెన్యూ, పోలీస్ అధికారులతో మాట్లాడారు. వర్షం పడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షలకు హజరైయ్యే విద్యార్థుల రాకపోకలకు అవసరమైతే ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్‌పి నారాయణ స్వామి రెడ్డి, తహశీల్దారు భాగ్యలక్ష్మి, సిఐ సుధాకర్ రావు, ఎస్ఐ మల్లికార్జునరావు


పోలీసు అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముండ్లమూరు : స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లోని ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఎఎస్‌పి శ్రీధరరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు కావాల్సిన మౌళిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. బయట వ్యక్తులు పరీక్షా కేంద్రాలకు రానీయకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎల్ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు ప్రారంభించకపోతే పట్టాలు రద్దు

కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి- దొనకొండ

జగనన్న కాలనీ లేఅవుట్లలో గృహ నిర్మాణాలు ప్రారంభించకపోతే వారి పట్టాలను రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. దొనకొండ గ్రామ పంచాయతీలోని బాదాపురం జగనన్న కాలనీ లేవుట్లను శుక్రవారం పురిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాల పురోగతిపై లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ పాటికే స్లాబ్ స్థాయి దశకు చేరిన ఇళ్ళ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ గృహ నిర్మాణాలు ప్రారంభించక పోతే అందుకుగల కారణాలు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే స్వయం సహాయక సంఘాలల్లోని సభ్యులు రూ.35 వేలు ఆర్థిక సాయం అందేలా చూడాలన్నారు. లబ్ధిదారులు ఎస్‌సి,ఎస్‌టి సామాజిక వర్గానికి చెందిన వారైతే మరో రూ.50 వేలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సొంత స్థలాలు


లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఉన్నాయన్నా కారణంతో లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టక పోతే వారి పట్టాలను రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల, కేజీబీవీ పాఠశాల, సచివాలయం -1 పరిశీలించారు. నాడు-నేడు పనులు, ఇసుక, ఇతర సామగ్రి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూశారు. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. అనంతరం చందవరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారు కేంద్రాన్ని సందర్శిం చారు. క్లాప్ మిత్రలతో ప్రత్యేక సమావేశమై గ్రామంలో చెత్త సేకరణ తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కొన్ని నెలలుగా తమకు జీతాలు రావటం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతూ వారికి త్వరగా జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం చందవరం వద్ద ప్రాచీన విశిష్టత కలిగిన బౌద్ధ స్తూపాన్ని కలెక్టర్ సందర్శించారు. ఇక్కడి చారిత్రక ఆనవాళ్ళను పరిశీలించి వాటి విశేషాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పాత పంచాయతీ కార్యాలయంలో భద్ర పరచిన శిల్పాలు కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు.ఈ కార్యక్రమంలో డిపిఒ నారాయణరెడ్డి, ఎంపిడిఒ వసంతరావునాయక్, తహశీల్దారు కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

'తీగలేరు' సాగేనా..!

- పరిపాలనా అనుమతులతోనే టీ-5 కాలువ సరి
- మూడు మండలాల రైతుల ఎదురుచూపు


తీగలేరు కాలువ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల ప్రాంతాల్లో సాగునీటి వనరులు లేక రైతులు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. బోర్ల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించినా ఫలితం కానరాక అప్పులపాలైన వారెందరో. నీటిని కొని ట్యాంకర్లతో తెప్పించి పొలాలు తడిపే దశ్యాలు ఎటుచూసినా కనిపిస్తుంటాయి. వెలుగొండ ప్రాజెక్టులో భాగంగా తీగలేరు-5 కాలువ నీళ్లు వస్తే వెతలు తీరుతాయని ఏళ్లుగా వారంతా ఎదురుచూస్తున్నారు. ఆ మధ్య దీనికి కదలిక రావడంతో సంతోషించారు. తీగలేరు-5 కాలువ నిర్మాణానికి జీవో నెంబర్ 1824 విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. రూ. 83.78 కోట్లు కేటాయించారు. ఇప్పుడు ఇదంతా జరిగి ఆరు నెలలు దాటినా పనులకు టెండరు ప్రక్రియ పూర్తికాకపోవడంతో అసలు ఇది సాధ్యమేనా అన్న ఆవేదన వ్యక్తమవుతోంది. దీనికి తోడు బడ్జెట్‌లో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి కేవలం రూ. 101 కోట్లు కేటాయించడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

తీగలేరు కాలువ ద్వారా..

తీగలేరు కాలువ ద్వారా యర్రగొండపాలెం నియోజకవర్గంలో 66,300 ఎకరాలు సాగులోకి తీసుకురావాలన్నది లక్ష్యం. దీని ఆయకట్టు కింద యర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లోని భూములను మాత్రమే చూపించడంతో పుల్లలచెరువు రైతులు ఆందోళనలు చేపట్టారు. టి-5 కాలువను పుల్లలచెరువులోని కొత్తచెరువు వరకు పొడిగించాలని తద్వారా యంద్రపల్లి, కొమరోలు, పిఆర్‌సి తండా, మల్లపాలెం, రాచకొండ, వెంకటరెడ్డిపల్లె, ఉమ్మడివరం, పుల్లలచెరువుతో పాటు చుట్టుపక్కల గ్రామా లకు తాగు, సాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తొలగుతాయని కోరుతూ వచ్చారు. దీంతో గత ప్రభుత్వం నిర్మాణానికి సంకల్పించింది. టీ-5 పరిధిలో 11,500 ఎకరాల ఆయకట్టు వస్తుందని పేర్కొంది. డిపిఆర్ సిద్ధం చేసి టెండర్లు పిలిచింది. సాంకేతిక కారణాలను చూపి అప్పటి గుత్తేదారు సంస్థ కాలువ నిర్మాణాన్ని నిలిపేసింది.

మరోదఫా ఆమోదం తెలిపినా..

మొదటి అలైన్‌మెంట్ ప్రకారం నల్లమల సాగర్ నుంచి తీగలేరు ప్రధాన కాలువ యర్రగొండపాలెం మండలం వీరాయపాలెం సమీపంలో 48.15 కిలోమీటర్ల వద్ద ముగియనుంది. అక్కడి నుంచి టీ-5 కాలువ మొదలవ్వాలి. ఓ ప్రైవేటు సంస్థ ద్వారా సర్వే చేసి అటవీ సరిహద్దును ఆనుకుని కాలువ తీసి పుల్లలచెరువు సమీపంలోని చిన్నకండలేరు చెరువులో కలిసేలా గత ప్రభుత్వం రీడిజైన్ చేసింది. ప్రస్తుత ప్రభుత్వం రెండున్నరేళ్ల పాటు ఆ కాలువ పనులను పట్టించుకోలేదు. అనంతరం గతంలోని రీడిజైన్ ఆమోదం తెలుపుతూ పచ్చజెండా ఊపింది. గతేడాది ఆగస్టులో తీగ లేరు బ్రాంచ్ కాలువకు రూ.83.78 కోట్లతో పరిపాలనా అనుమతులు ఇస్తూ జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకు ఈ పనులు నిర్వహిస్తున్న జయప్రకాష్, గాయత్రి కంపెనీలకు కాకుండా టెండర్లను పిలిచి కొత్త గుత్తేదారుకు అప్పగించాలని పేర్కొన్నారు. ఆరు నెలలు దాటినా కాలువ నిర్మాణానికి చర్యలు లేవు.

కాలువ వస్తుందన్న నమ్మకం లేదు

దూదేకుల గాలిబ్బి, వీరాయిపాలెం



తీగలేరు కాలువ ద్వారా సాగునీరు వస్తుందన్న నమ్మకం లేదు. గత పదేళ్ల నుంచి కాలువ వస్తుందని పాలకులు చెబుతూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కాలువ నిర్మాణంలో కదలిక లేదు. బోర్ల వేయించి నష్టపోలేక కాలువ పరిధిలో ఉన్న భూములను బీడు భూములుగా వదిలేశాం.

భూములు బాగు పడతాయని ఆశపడ్డాం

భూమని వెంకటేశం, గిరిజన రైతు,



రాళ్ల భూములైనప్పటికీ తీగలేరు కాలువతో రత్నాలు పండు తాయని ఆశ పడ్డాను. ప్రభుత్వం కాలువ వస్తుందని ఊరిస్తుంది తప్పా ప్రయోజనం లేదు. మెట్ట పొలాలు కావడంతో బోర్లలో నీళ్ల పడక, పంటలు వేసుకోలేక నష్టపోతున్నాం. తీగలేరు కాలువ వస్తే మా జీవితాలే మారిపోతాయి.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐదో డివిజన్ మాస్టర్ పాయింట్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. లేకపోతే సమాన పనికి సమానం వర్తింప చేస్తానని చెప్పారన్నారు. దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న ఇచ్చిన హామీలు, ఆచరణలో సాధ్యం కాలేదన్నారు.


నిరసన తెలుపుతున్న కార్మికులు

నేడు ఆప్కాస్ విధానం ఏర్పాటు చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు బానిసలుగా చూస్తున్నారు. పారిశుద్ధ కార్మికులు, మున్సిపాలిటీ విభాగంలో పనిచేస్తున్న అన్ని తరగతుల కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కె. సామ్రాజ్యం, యూనియన్ నగర కార్యదర్శి యు.రత్నకుమారి, నాయకులు రాములు, మోహన్‌రావు సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ పాల్గొన్నారు.

కరూర్ వైశ్యా బ్యాంకు శాఖ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని కపిల సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కరూర్ వైశ్యాబ్యాంకు కనిగిరి శాఖ కార్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ . నారాయణరావు శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ నాగసత్యవతి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా బ్యాంకు డివిజనల్ మేనేజర్ కెవిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ డివిజన్‌లో తమ బ్రాంచి 51 శాఖలు ఉన్నట్లు తెలిపారు. కనిగిరితో 52 శాఖలకు చేరుకున్నట్లు తెలిపారు. 1996లో లక్ష మూలధనంతో ప్రారంభమైన తమ బ్యాంకు గతేడాది డిశంబర్ 31నాటికి రూ. 7,596కోట్ల మూలధనానికి చేరుకున్నట్లు తెలిపారు. విజయవాడ డివిజన్‌లో రూ.7596 కోట్ల వ్యాపారం నిర్వహించినట్లు


బ్యాంకును ప్రారంభిస్తున్న కమిషనర్ నారాయణరావు

తెలిపారు. రూ,1,26,226 కోట్ల వ్యాపారం చేసినట్లు పేర్కొన్నారు. రూ. 673 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసినట్లు తెలిపారు. డివిజనల్ ఆపరేషన్ మేనేజర్ ఐవి. సుబ్రమణ్యం మాట్లాడుతూ బ్యాంకు సేవలను కనిగిరి ప్రాంత ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.